**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ : 09.11.2017.**

# హెల్మెట్ లేకపోవడం వలన రోడ్డు ప్రమాదంలో తలకు గాయమై ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి

విజయవాడ నగరం నందు ఏదో ఒక ప్రాంతంలో జరుగుతున్న రొడ్డు ప్రమాదాలు గురించి విశ్లేషిస్తే ఎక్కువ మంది తలకు గాయమై మృతి చెందడం జరుగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు, విజయవాడ నగరమందు సురక్షిత మరియు ప్రమాద రహిత ప్రయాణం అదే విధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు నగర పోలీస్ శాఖ పలు చర్యలు తీసుకుని వాటిని అమలు చేయడం జరుగుతోంది.

ఈ క్రమంలో విజయవాడ నగరం నందు హెల్మెట్‌ను ధరించుట వలన రోడ్డు ప్రమాదం సంభవించినప్పుడు తమ ప్రాణాలు రక్షించు కోవచ్చునని అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వలన వాహనచోదకులు వారి గమ్య స్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని అదేవిధంగా హెల్మెట్‌పై నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్‌లు ప్రజల రక్షణ కోసమేననని, హెల్మెట్ లేకుండా వాహనాలను నడుపుతున్న వారిని ఆపి హెల్మెట్ ధరించాలి అని హెల్మెట్ యొక్క ఆవశ్యకతను తెలియజేయడం జరుగుతున్నది.

ప్రకాశం జిల్లా, ఇంకొల్లు గ్రామానికి చెందిన పసుకుర్తి పుష్పరాజ్ (27) డిగ్రీ పూర్తి చేసి ప్రస్తుతం విజయవాడ వచ్చి లైయోలా కళాశాలలోని సంగీక కళాశాలలో తబలా వాఇద్యం నేర్చుకుంటున్నాడు. ప్రస్తుతం విజయవాడ గుణదలలో తన స్నేహితుడు అయిన ఉంద్రాళ్ళ రవి (29) లిఫ్ట్ కాంట్రాక్కరుగా పని చేస్తున అతనితో కలసి గుణదలలో రూములో ఉంటుండగా ది.08.11.2017వ తేది గుణదల నుండి చిట్టి నగర్ వారికి ఉన్నటు వంటి హీరోహోండా గ్లామర్ బైకుపై ఉంద్రాళ్ళ రవి (29) బైక్‌ను తోలుతుండగా వెనుక పసుకుర్తి పుష్పరాజ్ (27) కుర్చుని ఉండగా సాయంత్రం సుమారు 06.45 గంటల సమయంలో పడవలరేవు, బి.ఆర్.టి.ఎస్ రోడ్డులో ఐస్‌క్రీమ్ కేఫ్ వద్దకు వచ్చు సరికి వారికి వెనుక వస్తున్న కారు వారి బైక్‌ను దాటు సమయంలో వారి బైకుకు తగలటం వలన బైకుపై వెళ్ళుతున్న ఉంద్రాళ్ళ రవి (29), పసుకుర్తి పుష్పరాజ్ (27)లు క్రింద పడిపోగా బైకు నడుపుచున్న రవి హెల్మెట్ ధరించి ఉండటం వలన తన ప్రాణాలను కాపాడుకున్నాడు వెనుక కుర్చున్న పసుకుర్తి పుష్పరాజ్ (27) హెల్మెట్ లేక పోవుట వలన తలకు దెబ్బ తగలటం వలన అతనిని వెంటనే హాస్పటల్ జాయిన్ చేయగా చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. హెల్మెట్ ధరించక పోవడం వలన తన విలువైన ప్రాణాలను పోగొట్టుకొవడం జరిగింది.

ఈ సందర్భంగా విజయవాడ లా & ఆర్డర్ 2 డిసిపి శ్రీ కాంతీ రాణా ఐపిఎస్ గారు, సెంట్రల్‌జోన్ ఏ.సి.పి శ్రీ సత్యానందం గారు మాట్లాడుతూ... హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించి ఉంటే తమ విలువైన ప్రాణాలను కాపాడుకుని బయటపడే వాడని ఈ సందర్భంగా విచారం వ్యక్తం చేశారు.

-- xx --